# సామెతలు

వినగా వినగా మీకూ సామెతలు కొన్ని పట్టుబడి ఉంటాయి. ఉదాహరణకు "ఔనన్నా రాగమే ... కాదన్నా రాగమే మా అమ్మాయితో ... కాకపోతే ఒకటి భూపాళం! మరొకటి నశాళం!!". ప్రయోగాలు చెయ్యడానికి ఇది ఓ మంచి తరుణం. మీకేంటి "నోరు విప్పితే రాగం! చెయ్యి కదిపితే తాళం!!". ప్రయత్నించండి మరి.

ఆడలేనమ్మ మద్దెల ఓడనట్లు.
గుఱ్ఱము గుడ్డిదైనా దాణాకి తక్కువ లేదు.
తగిలించుకోవడం సులభం, వదిలించుకోవడం కష్టం.
నా నోట్లో వేలు పెట్టు, నీ కంట్లో వేలు పెడతానన్నట్లు.
ప్రసూతి వైరాగ్యం, పురాణ వైరాగ్యం, స్మశాన వైరాగ్యం, అభావ వైరాగ్యం.
వండుకున్నమ్మకు ఒకటే కూర, అడ్డుక్కున్నమ్మకు ఆరు కూరలు.
మా ఇంటికొస్తే ఏమి తెస్తావు, మీ ఇంటికొస్తే ఏమి పెడతావు.
అన్నీ వున్న విస్తరి అణిగి మణిగి వుంటుంది, ఖాళీ విస్తరి ఎగిరెగిరి పడుతుంది.
ఆవు చేలో మేస్తే, దూడ గట్టున మేస్తుందా?
గొంగట్లో అన్నం తింటూ వెంట్రుకలు ఏరినట్లు.
తద్దినానికి భోజనానికి పిలిస్తే, రోజూ మీ ఇంట ఇట్లాగే జరగాలని దీవించాడట.
నిద్ర సుఖమెరుగదు, ఆకలి రుచి ఎరుగదు.
బావిలోని కప్పకు, గానుగ ఎద్దుకు అవే లోకాలు.
శంఖంలో పోస్తే తీర్థం, పెంకులో పోస్తే నీళ్ళు.
అడుసు త్రొక్కనేల? కాలు కడుగ నేల?
అభాగ్యునికి ఆకలి ఎక్కువ, నిర్భాగ్యునికి నిద్ర ఎక్కువ.
ఉన్నవానికి అరగక బాధ, లేని వానికి ఆకలి బాధ, ఉండీ లేని వానికి అప్పుల బాధ, పిసినారికి ఆవులింతల బాధ.
చద్ది కూడు  తిన్నమ్మ మగని ఆకలి ఎరుగదు.
తావలచింది రంభ, తామునిగింది గంగ.
పాత్ర మెఱిగి దానము, క్షేత్రమెఱిగి విత్తనము.
మింగ మెతుకు లేదు, మీసాలకు సంపెంగ నూనె.
హనుమంతుని ముందు కుప్పి గెంతులు.
అడ్డాలనాడు బిడ్డలుగాని, గడ్డాలనాడు బిడ్డలా?
అమ్మబోతే అడివి, కొనబోతే కొరివి.
చాలని బట్ట కొంటే చినిగే వరకు దు:ఖము, చాలని మగని చేసుకుంటే చచ్చేవరకూ దు:ఖము.

వచ్చే సంచికలో మరికొన్ని సామెతలతో మళ్ళీ కలుద్దాం. సెలవా మరి!